సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 19 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 10



## చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం పహారా ఉండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో

# ఎన్నికల పోరు మొదలు

నామినేషన్ల షురు

వరంగల్ లోక్ సభ స్థానానికి 3 నామినేషన్లు


మ హబూబాబాద్ లోక్ సభ స్థానానికి ఒకటి

నామినేషన్ల దాఖలు కోసం ముహుర్తాలను అన్వేషిస్తున్న అభ్యర్థులు

రానున్న ముఖ్య నేతలు

నేడు మహబూబాబాద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రల్ 18, మేజర్ న్యూస్: ఎన్నికల పోరు మొదలైంది. 18వ లోక్ సభ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ వెలువడిన ఆ వెంటనే నామినేషన్లను ఎన్నికల అధికారులు స్వీకరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ రెండు లోక్ సభ స్థానాలకు మొదటి రోజు




## మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దు

-అసంఘీక శక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదు...

-గొత్తికోయ గూడెంను సందర్శించిన జిల్లా ఎస్పీ శబరీష్



2లో..

## సీఎం రేవంత్ రెడ్డి భారీ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మురళి నాయక్



3 లో

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

రామ్ కుమార్ గోపాల్




7 లో

## బాబోయ్ మాకొద్దు సింగారం ఇసుక క్వారీ

-అనుమతులు లేకుండా పట్టా భూముల్లో తవ్వకాలు

-బోర్లు, భూగర్భ జలాల్లో నీల్లుండవు

-పనులు అడ్డుకున్న గ్రామస్తులు



5 లో

## సార్వత్రిక ఎన్నికలకు సంబంధిత ఫిర్యాదు కొరకు 1800 425 1816 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధిత ఫిర్యాదుల కొరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ తో పాటు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1816 ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కు సం బంధించిన ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటల పాటు పని చేస్తుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ తెలిపారు.

# ఎన్నికల పోరు మొదలు

మొదటి పేజీ తరువాయి..

గురువారం మొత్తం నాలుగు నామినేషన్లు పడినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వరంగల్ లోక్ సభ స్థానా నికి మూడు నామినేషన్లు రాగా మహబుబాబాద్ లోక్ సభ స్థానానికి ఒకటి నామినేషన్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. 18 లోక్ సభ ఎన్నికలకు గురువారంఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా ఆ వెంటనే నామి నేషన్లు అధికారులు స్వీకరించారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా రాజకీయ పార్టీలు సైతం అభ్యర్థులను ప్రకటించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్ల దాఖలు కోసంముహూర్తాలను అన్వేషిస్తున్నారు. అభ్యర్థులు వారి పేరు మీద ముహూర్త బలం చూసుకొని నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. పురోహితులు సూచించిన తేదిల్లో సమయానికి ఎన్నికల అధికారి కార్యాలయానికి వెళ్లేందుకు సమాయ త్తం అవుతున్నారు. మంచి రోజు మొదటి సెట్ వేసి తరువాత భారీ ర్యాలీల ద్వారా వెళ్లి మిగితా సెట్లను వేయనున్నారు.

### వరంగల్‌లో మూడు, మహబూబాబాద్‌లో 1.....

వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు గురువారం మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్ పార్టీ అభ్యర్థిగా అంబోజు బుద్ధ య్య , స్వతంత్ర అభ్యర్థిగా బరిగెల శివ, పిరిమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా తౌటపల్లి నర్మదా ఒక్కొ సెట్ చొప్పున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి , కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

### మహబుబాబాద్ లోక్ సభ స్థానానికి ఒకటి...

మహబూబాబాద్‌లోక్ సభ స్థానానికి ఒకటినామినేషన్ పడినట్లు అధికారులు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన గుర్రపు తండా కు చెందిన బాణోత్ లింగ్య నాయక్ 1 సెట్ నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ తెలిపారు.

### ముహూర్త బలం చూసుకొని ...

అభ్యర్థులు వారి పేరు మీద ముహూర్త బలం చూసుకొని నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతు న్నారు. పురోహితులు సూచించిన తేదిల్లో సమయానికి ఎన్నికల అధికారి కార్యాలయానికి వెళ్లేందు కు సమాయత్తం అవుతున్నారు. మంచి రోజు మొదటి సెట్ వేసి తరువాత భారీ ర్యాలీల ద్వారా వెళ్లి మిగితా సెట్లను వేయనున్నారు.

### రానున్న ముఖ్య నేతలు ....

నేడు మహబూబాబాద్‌కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రావడమే కాకుండా భారీ బహిరంగ సభలో పాల్గొంటున్నారు.. అదేవిధంగా ప్రధాన పార్టీలు నామినేషన్లు వేసే సమయంలో అభ్యర్థుల వెంట ఆయా పార్టీల కు చెందిన ముఖ్య నేతలు హాజరు కానున్నారు. ఈ మేరకు పోటీ చేసే అభ్యర్థులు పలువురిని అహ్వా నించారు. పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి నామినేషన్ల ఘట్టాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రధాన పార్టీ లు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఈనెల 24 న హనుమకొండ హనుమకొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన బహి రంగ సభలో పాల్గొంటున్నారు. అదేవిధంగా బిజేపి , బీఆర్ఎస్ నుండి ముఖ్య నేతలు రానున్నారు.

## మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దు



కన్నాయిగూడెం,ఏప్రిల్ 18(మేజర్ న్యూస్ సూర్య): కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గొత్తికోయ గూడెంను గురువారం ఉదయం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ సందర్శించారు.గొత్తికోయ గూడెం ప్రజలతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ములుగు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికి అందిపుచ్చుకోవాలని అందుకోసం ములుగు జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుందని తెలియచేసారు.గొత్తికోయ గ్రామ పెద్దలతో యువకులతో ఎస్పీ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు, సంఘవిద్రోహులకు ఎవరూ కూడా ఆశ్రయం కల్పించవద్దని, స్వార్థప్రయోజనాల కోసం ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అమాయక ప్రజలను రెచ్చకొడుతూ ప్రాణాలను బలిగొంటున్నారని,వారిని విశ్వాసించరాదని మారుతున్న సమాజాన్ని బట్టి మారాలని ఎస్పీ తెలియచేసారు.అనంతరం ఎస్పీ, ఏఎస్పీ గొత్తికోయ పిల్లలకు బిస్కెట్స్ అందచేశారు. గొత్తికోయ గూడెంలో గల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని ఎల్లవేళలా పోలీసులకు సహకరించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ గితే మహేష్ బాబాసాహెబ్, ములుగు డీఎస్పీ రవీందర్, ఏటూరునాగారం సీఐ రాజు, కన్నాయి గూడెం ఎస్ ఐ సురేష్ పాల్గొన్నారు.



## చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం పహారా ఉండాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిపి చెక్ పోస్ట్ అధికారులు, పోలీస్ భద్రత సిబ్బందితో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకపాత్ర గా వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్‌లలో సిబ్బంది పహారాతో పకడ్బందీగా 24/7 చెక్ పోస్టుల్లో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని సిపి ఆదేశించారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



పరకాల ,ఏప్రిల్ 18, సూర్య న్యూస్: పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో మంగలపల్లి రాజయ్య, కుమారస్వామి, నగేష్, రమేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసుదన్ రెడ్డి, నాయకులు ఆముదాలపల్లి అశోక్, పల్లెబోయిన రాజు, ఆలేటి రవీందర్,బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో సత్తా చాటిన జయసింహరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చల్లా ధర్మారెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 18, సూర్య న్యూస్: సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో సత్తా చాటి 103 ర్యాంక్ సాధించిన హనుమకొండ కు చెందిన రావుల జయసింహా రెడ్డి కి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హన్మకొండలోని భరతసింహ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సూదాటి వేంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.



# కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం



నెల్లికుదురు ఏప్రిల్ 18 మేజర్ న్యూస్(సూర్య) ఉగాది వచ్చిన తర్వాత తొలి దేవతార్చన సీతారాముల కళ్యాణమే శ్రీరామనవమి వేడుకలలో రాములోరి కళ్యాణంకన్నుల పండుగగాఎంతో రమణీయంగా జరిగింది.మండలంలోని మదనతుర్తిగ్రామంలోకేశ రాజు సంస్థానంవారు కట్టించినకోదండరామస్వామి దేవాలయంలో బుధవారం ఆలయ అర్చకులునరసింహచారి వేద మంత్రాలతో కేశరాజునరసింహారావుతాయారమ్మ దంపతులపుత్రులు ,మనుమలు, ముని మనుమలు,ప్రతి పండగగ్రామస్తులతోపాటు చుట్టూ ఉన్న తండాలుఅశేష పుణ్యఫలాన్ని అందుకుంటున్నారు.కోదండ రాముని కళ్యాణం లో కేశరాజుక మలావెంకట్రామారావుజేష్ఠవాణి దంపతులపుత్రుడు విజయ్ కుమార్ వాణిల పుత్రుడుపాల్గున్,మౌనికలుపాలుపంచుకొనిశ్రీ రాములవారికి వెండి ధనుర్బాణాలు సమర్పించుకున్నారు.

ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో జరిగేస్వామివారి కళ్యాణం లోకకళ్యాణానికై భావించిప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచులుకొమ్ముఅనిల్ యాదవ్,బొల్లోజువెంకటేర్లు,

## సీఎం రేవంత్ రెడ్డి భారీ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మురళి నాయక్





మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్18,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి జన జాతర బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లు పర్యవేక్షించారు. సభకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఎండను సైతం లెక్కచేయకుండా పనుల్లో నిగ్నమై ఆ అధికారులకు అక్కడ పనిచేస్తున్నటువంటి కార్మికులకు దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం జరగబోయే పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కు విచ్చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జిగా తిప్పర్తి శ్రీధర్



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ ఎస్సి విభాగం ఇంచార్జిగా మహబూబాబాద్ పట్టణంలోని గుమ్ముడూర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు తిప్పర్తి శ్రీధర్ నియమితులయ్యారు ఈయన గత పదిహేనుసంవత్సరాల నుండి వివిధ పదవులలో క్రియాశీలక క్రమశిక్షణ గల కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీకి పని చేస్తూ అలాగే ప్రస్తుత పదవిలో టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీలో కష్టపడుతు పనిచేస్తున్న నాయకున్నీ కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఈ పార్లమెంటు ఇంచార్జి గా తిప్పర్తి శ్రీధర్ ను ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం రాష్ట్ర చైర్మన్ నగరి ప్రీతం నియమక పత్రాన్ని ఉత్తర్వులు జారీ చేశారు ఈ నియమకాన్ని అందిన తక్షణమే అమల్లోకి వస్తుందని పార్లమెంటులో అన్ని నియోజకవర్గల శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సాగాలని ఆదేశించారు. ఈ సందర్బంగా తిప్పర్తి శ్రీధర్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర చైర్మన్ నగరి ప్రీతం, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రి వర్యులు సీతక్క, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్, డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాం చంద్రు నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మరియు పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## సిపిఐ నేతలను పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పని చేద్దామని కోరిన వేం నరేందర్ రెడ్డి

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే నూతనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారునిగా ఎన్నికైన తర్వాత మహబూబాబాద్ కు మొదటిసారిగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సారధి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ కలిసి పని చేద్దామని వేం నరేందర్ రెడ్డి సిపిఐ నేతలతో అన్నారు. ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్గం భవన్ కు సిపిఐ మద్దతు పార్లమెంట్ ఎన్నికల్లో ఉండాలని కోరడానికి సిపిఐ ఆఫీస్ కు వస్తున్నట్లు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబాబాద్ కు ఎన్నికల బహిరంగ సభకు వస్తున్నందున ఆ కార్యక్రమంలో కూడా సిపిఐ పార్టీ నేతలుపాల్గొనాలనీ వేం నరేందర్ రెడ్డి కోరగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముందుకు నడుస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా బి.విజయ సారథి మాట్లాడుతూ మానుకోట అభివృద్ధికి మనందరం కలిసి కృషి చేద్దామని కోరారు. ఈ సందర్భంగా త్వరలో మూడు తరాల తెలంగాణ ఉద్యమంపై తాను రచించిన తెలంగాణ జాతి పోరు వీడియో ఆల్బమ్ ఆవిష్కరణ తమ చేతుల మీదుగా నిర్వహించాల్సిందిగా బి. అజయ్ సార్థిరెడ్డి వేం నరేందర్ రెడ్డి ఆహ్వానించగా తప్పకుండా వస్తానని వేం నరేందర్ రెడ్డి సిపిఐ నేతలతో అన్నారు. కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుపెరుగు కుమార్, సిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్ ఉన్నారు.

## తనిఖీలను ముమ్మరం చేసిన పసర పోలీసులు



గోవిందరావుపేట, ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్ సూర్య) : పార్లమెంట్ నామినేషన్ల పర్వం ప్రారంభమైన క్రమంలో పోలీసులు తమ తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో పసర ఎస్సై అచ్చ కమలాకర్ తన సిబ్బందితో కలిసి గురువారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించటం జరిగింది. పసర గ్రామ శివారులో జాతీయ రహదారిపై ప్రతి వాహనంను అపి క్షుణ్ణంగా సోదాలు నిర్వహిస్తూ వాహన దారుల యొక్క వివరాలు తెలుసుకోవటం జరిగింది. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం సరఫరాను అడుకోవటనికి పగడ్బందిగా చర్యలు చేపట్టుతున్నామని ఈ సందర్బంగా ఎస్సై చెప్పటం జరిగింది. ఎన్నికల నిబంధనమేరకు ఏలాంటి ధ్రువీకరణ లేకుండా 50 వేల రూపాయలకు మించి నగదు తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు





## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ఏటూరునాగారం ఏప్రిల్ 18.మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రము లోని ఏటూరు నాగారం ఆకులవారి ఘనపురం కు చెందిన నాయిని సత్యనారాయణ వడ దెబ్బ తగిలి హాస్పటల్ లో ఉన్నారని తెలుసుకొని హాస్పటల్ కు వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని,అతనికి ధైర్యం చెప్పి డ్యూటీ డాక్టర్ గారిని అడిగి అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరిన కాంగ్రెస్ మండల నాయకులు ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య యూత్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ కుటుంబానికి 'స్నేహ హస్తం'

### రూ.13వేల ఆర్థిక సహాయం



వరంగల్ టౌన్, ఏప్రిల్ 18 ,మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన సారెకొక్కు అశోక్ కుటుంబానికి స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు చేయూతనం దించారు. ఈ మేరకు గురువారం స్నేహ హస్తం గ్రూప్ ప్రతినిధి ఎండి రఫి ఆధ్వర్యంలో మాజీ టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ చేతుల మీదగా అశోక్ సతీమణి లతకు రూ.13వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా అడప మహేష్ మాట్లాడుతూ స్నేహ హస్తం వాట్సాప్ గ్రూప్ సభ్యులు అశోక్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని సహాయం అందించడం అభినందనీయమన్నారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో స్నేహ హస్తం గ్రూప్ సభ్యులు జంగాలపల్లి రాజు, గణిపాక శివ, పిట్టల సంజీవ్, కొత్తపెల్లి సునీల్, తదితరులు పాల్గొన్నారు.




## స్వతంత్ర అభ్యర్థిగా బాణోత్ లింగ్యా నామినేషన్

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): మొదటి రోజు నామినేషన్ లో భాగంగా 16 మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి జిల్లా కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు స్వతంత్ర అభ్యర్థిగా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామం గుర్రపు తండాకు చెందిన బాణోత్ లింగ్యా నాయక్ తండ్రి హుస్సేన్, 45 సం.లు,1 సెట్ నామినేషన్ ను గురువారం అందజేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ ఆర్.డి.ఓ లు అలివేలు, నరసింహారావు తహసీల్దార్లు భగవాన్ రెడ్డి,దామోదర్, శ్వేత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే అగ్నిమాపక శాఖ పనిచేస్తుంది

### స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం.డి అబ్దుల్ రహీం

ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్): అగ్నిమాపక సిబ్బంది ప్రజల కోసమే పనిచేస్తుందని మా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫైర్ ఆఫీసర్ ఎండి అబ్దుల్ రహీం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం ములుగు పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీస్ లో వంటగ్యాస్ ద్వారా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అగ్ని ప్రమాదం జరగ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక విన్యాసాలను ప్రదర్శించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ములుగు అగ్నిమాపకేంద్రం సెల్ నెంబర్ 8712699210, 8712699211, 101 కి సమాచారం అందించాలన్నారు. అగ్ని ప్రమాదంలో ఎటువంటి వస్తువులు కాలుతున్నవో స్పష్టంగా తెలుపాలన్నారు అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి కంగారు పడకుండా అగ్ని ప్రమాదాన్ని నివారించాలి. అలాగే అగ్ని



ప్రమాదంలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మ శాంతించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు, సిబ్బంది మహేశ్వర్, సురేందర్, దన్ సింగ్, చంద్రప్రకాష్ రెడ్డి మేనేజర్ గ్యాస్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వే బ్రిడ్జిని సద్వినియోగం చేసుకోవాలి

### చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వే బ్రిడ్జిని సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన జగదీశ్వర పబ్లిక్ వే బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజల సౌకర్యార్థం వే బ్రిడ్జిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ వే బ్రిడ్జిని రైతులు, వ్యాపారులు, ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వే బ్రిడ్జి యజమానులు విభూది సోమశేఖర్, విభూది శివకుమార్, చెన్నారావుపేట మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, రైస్ మిల్లు వ్యాపారులు గోనెల రవీందర్, చింతకింది అశోక్, నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, రాసమళ్ళ సతీష్, చాపర్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్




భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతల రాజన్న భవన్ లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కార్మిక ఉద్యోగుల సమస్యలపై గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా (టి ఎస్ యు ఎస్ ) భూపాలపల్లి ఉపాధ్యక్షులు దాసరి జనార్దన్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేటీకే 5,ఇంక్లైన్ గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ గత నెల రోజులుగా మ్యాన్ రైడింగ్ సరిగా పనిచేయటం లేదని మొదటి షిఫ్ట్ లో దాదాపుగా 300 మంది కార్మికులు భూగర్భంలోకి వెళ్లి పనిచేయవలసి ఉంటుంది , మ్యాన్ రైడింగ్ కుర్చీలు దాదాపుగా 150 కుర్చీలు ఉండవలసి ఉండగా కేవలం 20 కుర్చీల తోటి మ్యాన్ రైడింగ్ నడుస్తోందని వారన్నారు. కేవలం 20 కుర్చీల తోటి మ్యాన్ రైడింగ్ ఉండడంతో అండర్ గ్రౌండ్ లో విధులు నిర్వహించే కార్మికులు చాలా ఇబ్బందులకు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిస్థలాలకు నడుచుకుంటూ వెళ్లేసరికి కార్మికులు అలసిపోతున్నారని, సీనియర్ కార్మికులు బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు కాళ్ల నొప్పులతో అనేక రోగాలతో సతమతం అవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై గని స్థాయి అధికారులకు తెలియపరచినప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. పలు కారణాలతో కార్మికులు నాలుగు రోజులు విధులకు హాజరు కాకపోతే మెడికల్ కు పోయిరావాలని అధికారులు కార్మికులకు ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. మరోవైపు క్యాంటీన్ ను సరైన సమయంలో నడపడం లేదని, తినుబండారాలను రోజువారీ టైం టేబుల్ ప్రకారం కార్మికులకు అందించడం లేదని అన్నారు . గతంలో పలుమార్లు పై తెలిపిన సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ క్యాంటీన్ ను అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఎండ ఉష్ణోగ్రత తీవ్రత ఉండడంతో కనీసం కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి నీళ్ల సరఫరా చేయడం లేదని వారు అన్నారు. సింగరేణి కార్మిక వర్గం తమ రక్తమాంసాలను ధారపోసి వేలకోట్ల రూపాయలు లాభాలు తీసుకొస్తున్న ప్పటికీ అధికారులు కార్మికులకు పట్టించుకోకుండా చాలా బాధాకరమని వారు తెలిపారు. గతంలో ఎండాకాలం సర్వేస్లో పనిచేస్తున్న ప్రతి కార్మికులకు తెల్ల టవలను ఎండ తీవ్రతను తట్టుకోవడం కోసం అందించారని, ఈ వేసవిలో ఎలాంటి సదుపాయం ఇవ్వడం లేదని వారన్నారు. సింగరేణి ఎన్నికల్లో గెలిచిన సంఘాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే కంపెనీతో మూలఖత్తై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం మండిపడ్డారు. కార్మికులు వారికి తలెత్తిన సమస్యలపై మాట్లాడితే కార్మికులకు షర్ షీట్లు, సస్పెండ్ లెటర్స్ ఇప్పిస్తూ అధికారులకు తొత్తులుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. సంఘాలు చేస్తున్న వ్యవహారాలను కార్మికులు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు వారికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. యాజమాన్యం అన్ని గనులకు సంబంధించిన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సింగరేణి పై అధికారులు దృష్టి పెట్టి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నామాల శ్రీనివాస్,కలకోటిలింగయ్య, రాళ్ల బండి బాబు, వేరెంటి శ్రీధర్, జయశంకర్, శివ,సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ మాకొద్దు సింగారం ఇసుక క్వారీ



**-అనుమతులు లేకుండా పట్టా భూముల్లో తవ్వకాలు**

**-బోర్లు, భూగర్భ జలాల్లో నీల్లుండవు**

**-పనులు అడ్డుకున్న గ్రామస్తులు**

కన్నాయిగూడెం, ఏప్రిల్ 18(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం ఏటూరు గ్రామపంచాయతీ పరిధిలోని సింగారం గ్రామంలో టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీని వెంటనే రద్దు చేయాలని పట్టాదారు రైతులు గురువారం రోజున ఆందోళనకు దిగారు. అనంతరం పట్టా కల్గిన రైతులు మాట్లాడుతూ సింగారం గ్రామంలోని గోదావరి నదిలో తమ పట్టా భూములను ఇసుక కాంట్రాక్టర్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇసుక తవ్వకాల కోసం (రోడ్డు)ర్యాంపు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. దీంతో సమాచారం తెలుసుకున్న సింగారం గ్రామానికి చెందిన రైతులు నిర్మాణ స్థలానికి వెళ్లి భారీ యంత్రాలను అడ్డుకోవడం జరిగింది. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ పట్టా భూముల్లో ఎవరిని అడిగి ఇసుక తరలింపు కోసం ర్యాంపులు (రోడ్డు)తయారు చేస్తున్నారని పనులు చేస్తున్న నిర్వాహకులను అడ్డుకున్నారు. దీంతో తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని సిబ్బంది తెలపడంతో చరవాణి ద్వారా రైతులు రెవిన్యూ అధికారులకి పిర్యాదు చేయడం జరిగింది.దీంతో మండల రెవిన్యూ అధికారి మహమ్మద్ సలీం తన సిబ్బందితో కలిసి ఇసుక క్వారీని సందర్శించి క్వారీ నిర్వాహకులను అనుమతి పత్రాలను అడగ్గా పొంతనలేని సమాధానం ఇవ్వడంతో అనుమతులులేని పట్టా భూముల్లో ఇసుక తవ్వకాల కోసం ర్యాంపు(రోడ్డు) ఏర్పాటు చేస్తున్న ప్రొక్లైన్ (హిటాచీ)ని స్వాధీనం చేసుకున్నారు. టిఎస్ఎండిసి నుంచి అనుమతి ఉన్న పట్టా భూముల్లో మాత్రమే ఇసుక తవ్వకాలు చేయాలన్నారు. అనుమతులు లేని చోట నుంచి ఇసుక తరలించడం లేదా ఇసుక కోసం రోడ్డు వేయడం వంటివి చేసిన యెడల వాహనాలను సీజ్ చేయడంతో పాటు క్వారీ అనుమతులు రద్దు చేస్తామని క్వారీ నిర్వాహకులను హెచ్చరించారు.అనంతరం గోదావరి నదిలో ఇసుక ర్యాంపును పరిశీలించడం జరిగింది. సింగారం గ్రామంలో క్వారీ ఏర్పాటుకి సంబందించిన అనుమతి పత్రాలను తమకు చూపించి యెడల జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు చూపించిన తరువాతనే క్వారీ పనులు ప్రారంభించాలని క్వారీ నిర్వాహకుల ను హెచ్చరించారు.ఒకటి రెండు రోజుల్లో అనుమతి పత్రాలు చూపించని యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కన్నాయిగూడెం తహసీల్దార్ యం. డి. సలీం తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గణేష్, డిప్యూటీ తహసీల్దార్ సర్వర్,సింగారం రైతులు పాల్గొన్నారు.





# వైన్ షాప్‌లో బీర్లు నోస్టాక్..!

**మద్యం ప్రియుల విలవిల**

**బెల్ట్ షాప్‌లో మాత్రం లభ్యం... బ్లాక్ లో లైట్ బీర్లు**




గీసుగొండ మేజర్ న్యూస్ : ఏప్రిల్ 18 :గీసుగొండ మండలంలోని పలు వైన్ షాప్ లో బీర్లు నోస్టాక్ బోర్డులు దర్శనమివ్వడం తో మద్యం ప్రియులు అసహనం వ్యక్తం చేస్తున్నారు . వేసవి తాపానికి చల్లని బీర్లు సేవిస్థామని వైన్ షాప్స్ కి వెళ్లి అడుగగా వారు లేవని చెప్పడం తో వారు కంగుతింటున్నారు.వేరే బ్రాండ్లు కి చెందిన బీర్లు ఉన్నాయని అవి రేటు ఎక్కువ ఉండటం తో తాగలేక ఆగలేక చివరికి వాటినే సేవిస్తున్నారు.కావాలనే బీర్లు లేవని చెప్పి బ్లాక్ చేస్తున్నారని మద్యం ప్రియులు మండిపడుతున్నారు.కాగా కొన్ని బెల్ట్ షాపులో మాత్రం లైట్ బీర్లు బ్లాక్ లో రెండు వందలకు లభించడం పట్ల వైన్ షాప్ ల పై అనుమానం రేకెత్తిస్తోంది.

## కేంద్రంలో బీజేపీ రాగానే కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌పై ప్రత్యేక దృష్టి

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయచందర్ రెడ్డి**



గీసుగొండ మేజర్ న్యూస్,ఏప్రిల్18: గీసుగొండ మండల కేంద్రం లో పరకాల బీజేపీ కన్వీనర్ ముల్క ప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయచందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యతగ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పై ప్రత్యేక దృష్టి పెట్టి కావాల్సిన నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ,అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని అన్నారు.బీజేపీ ఎంపీ అభ్యర్థి గా ఉన్న ఆరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించి ప్రధానమంత్రి మోడీ కి బహుమతి గా ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో జాన్ విక్రమ్ ,పేర్ల రాజ్ కుమార్,వెంకన్న,రమేష్,సంతోష్,ప్రదీప్, పాల్గొన్నారు

# ఎన్ఎఫ్‌హెచ్‌సీ సేవలు అభినందనీయం

**మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి**

**ఎన్ ఎఫ్ హెచ్ సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు**

**పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణీ, ప్రేరణ సదస్సు**

కేసముద్రం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ఎన్ ఎఫ్ హెచ్ సి సేవలు అభినందనీయం అని మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి అన్నారు. నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా గురువారం కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి చేసి ప్రేరణ సదస్సు నిర్వహించా రు.నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్-మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా విద్యార్థులకు పాలిటెక్నిక్ పుస్తకాలు, ప్రేరణ,కెరీర్ గైడెన్స్,ఐఐటీ జెఈఈ ఎంట్రన్స్‌పై పాఠశాల ప్రధానోపాధ్యా యుడు కొత్త జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఎన్.ఎఫ్. హెచ్.సి. ఫౌండే షన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూ టివ్ ఇస్లావత్ సుమన్, అధ్యర్యంలో మిషన్ విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుమన్ మాట్లాడుతూ విద్య, జీవితంలో పెట్టుకోవాల్సిన టార్గెట్స్ పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యం అని, ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చు అని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల, తల్లితండ్రుల మాటలు తప్పకుండా వినాలని అన్నారు. దీంతో పాటు విద్యార్థులకు ఐఐటీ జెఈ ఈ జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎప్పుడు చేయూతగ ఉంటుందని, ఎప్పుడు ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ సెల్ నెంబర్ 78927 82387 ను సంప్రదించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి సూచన మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, అలాగే ప్రోగ్రాం కి వచ్చిన ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన సూచనలు, సలహాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని విద్యార్థులకు సూచించారు.




## కాంగ్రెస్‌లోకి రడం భరత్ ?

**కొండా సమక్షంలో చేరిక**



గీసుగొండ మేజర్ న్యూస్ ఎప్రిల్ 18: గీసుగొండ మండలం రాంపురం గ్రామానికి చెందిన రడం భరత్ కొండా సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తుంది. గతం లో కొండా వర్గంలో ఉంటూ మండల పార్టీ అధ్యక్షుడు గా కొనసా గారు. కొన్ని కారణాల వల్ల ఎన్నికల సమయంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందటం తో మండలం లోని తన అనుచరులతో కలిసి కొండా సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతారనే సంకేతాలు వినిపిస్తున్నాయి. కాగా రడం భరత్ కాంగ్రెస్ లో చేరడం పై పరకాల ఎమ్మెల్యే రేవూరి వర్గానికి మింగుడుపడటం లేదు .

# మతోన్మాద బిజెపిని ఓడించాలి

### వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలి

### జిల్లా కేంద్రంలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్

నర్సింహులపేట ఏప్రిల్ 18 సూర్య మేజర్ న్యూస్: మతోన్మాద బీజేపీకి ఓడించాలి, వామపక్ష లౌకిక శక్తులు గెలిపించాలి. జిల్లా కేంద్రంలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయాలి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జింకల రమేష్. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట నియోజకవర్గం తరపున భారీ మెజారిటీతో గెలిపించడా నికి రేపు జరగబోయే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని ఎంఎస్పి ఇస్తానని నిరుద్యోగులకు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతానని విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి భారతదేశంలోని పేదలందరికీ 15 లక్షలు ఉచితంగా వారి బ్యాంకు అకౌంట్లో జమ చేస్తానని దేశంలో అవినీతి లేకుండా చూస్తానని వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తెచ్చింది లేదు పేద ప్రజల అకౌంట్లో జమ చేసింది లేదని అన్నారు. ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బిజెపి ప్రభుత్వం వేలాది ఉద్యోగాలు కూడా కల్పించలేకపోయిందని అన్నారు. వ్యవసాయ రంగానికి చేయూతనియాల్సింది పోయి కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే దానికి సంవత్సర కాలంగా సుమారు 750 మంది రైతులు ప్రాణత్యాగం చేసి వేలాది మంది రైతులు ఉద్యమాలు చేస్తే పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా విభజించి యాజమాన్యాలకు కార్పొరేట్ శక్తులకు దోపిడీ చేసే విధంగా చట్టాలు మార్చిన చరిత్ర బిజెపికి ఉందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా వివిధ రాష్ట్రాలలో ఎన్నికైన ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాలలో అధికారానికి రావడానికి బిజెపి కుట్రలు చేసిందన్నారు. ఆవు పేరు మీద గోమాంసం పేరుమీద మూక దాడులు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయని బిజెపి కక్ష సాధింపుకు నిదర్శనం అన్నారు. బిజెపి పరిపాలనను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈ డి, సిబిఐ,ఇన్కమ్ టాక్స్ దాడులు చేయించి అక్రమంగా కేసులు బనాయించి జైల్లోకి నెట్టేస్తుందని తెలిపారు. ప్రశ్నించిన మేధావులని గొంతు నొక్కుతూ దభోల్కర్ పన్సారే గౌరీ లంకేష్ మొదలగు వారిని బిజెపి అనుబంధ సంఘాలు హత్య చేయించాయని అన్నారు. మహిళల మీద విపరీతంగా అఘాయిత్యాలు హత్యలు పెరిగిపోయాయని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండాల్సిన లౌకికతత్వం ,ఫెడరలిజం మీద విపరీతంగా దాడులు చేస్తుందన్నారు. ఈసారి మళ్లీ బిజెపికి అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. విద్య వైద్యం ప్రైవేటుపరం అయ్యాయని అన్నారు. రైల్వేలు ,నౌకాశ్రయాలు విమానయానాలు బ్యాంకింగ్ రంగం ఒక్కటేమిటి అన్ని రంగాలు బిజెపి పాలనలో ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. వామపక్షాల పోరాటాల వల్ల వచ్చినటువంటి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్లో కోతలు విధిస్తూ దాన్ని తొలగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.కావున జరగబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పాలు చేస్తూ విచ్చలవిడిగా పాలన చేస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీకి బుద్ధి చెప్పే విధంగా ప్రజలందరూ వామపక్ష లౌకిక శక్తులను గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు.కులాల పేరుతోటి, మతాల పేరుతోటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నటువంటి బిజెపిని ఓడించి భారత రాజ్యాంగాన్ని మనువాదుల చేతుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, బిజెపిని ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు లింగారెడ్డి,సోమిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేరి రామకృష్ణ,శ్రీనివాసరావు,వెంకన్న గౌడ్, సతీష్ గౌడ్,సీనియర్ నేతలు ఆలువల శ్రీను, యాదగిరి, రఘు, జై పాల్ రెడ్డి, గుండల బిక్షం, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఉప్పలయ్య, మహబూబ్ ఖాన్, వెంకన్న,మల్లయ్య, మధుకర్, ఐలయ్య,ధనుంజయ, రమేష్, సురేష్ నాయక్, వీరన్న నాయక్, రెడ్డి, శ్రీనివాస్,అనిల్, షఫీ, అనిల్ నాయక్, కాసా యాకన్న, దోమల యాదగిరి,రవీందర్ రెడ్డి,వెంకటేష్ సందీప్, ప్రతాప్,శ్రీకాంత్, అనిల్, యకాన్న తదితరుల పాల్గొన్నారు.





## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర నరేందర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర నరేందర్ ను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టె పద్మయ్య ఆధ్వర్యంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజ్ మాదిగ నియామక పత్రంను అందజేశారు. అనంతరం బొమ్మెర నరేందర్ మాట్లాడారు. మాదిగ జాతి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జాతి ఐక్యతకు , అభివృద్ధికి, భవిష్యత్ తరాల నిర్మాణానికి సేవ చేస్తానని తెలిపారు. మహనీయులు అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చడానికి తన వంతు కృషి సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొట్టె శ్రవణ్ కుమార్, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శులు దుపాకి నరేందర్, కాయిత ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఇల్లందుల సమ్మయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గన్నారపు సంగీత్, జనరల్ సెక్రటరీ దేవరకొండ శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి గుండాల దాడిని ఖండించండి

### ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు



డోర్నకల్ ఏప్రిల్ 18: మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి గుండాలు మద్యం మత్తులో ఎస్ఎఫ్ఐ నాయకులపై కత్తులతో దాడి నీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి.జ్యోతిబసు తెలిపారు. మొన్న జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికలలో లెఫ్ట్ కూటమి విద్యార్థి సంఘం గెలుపొందిన నేపథ్యంలో జీర్ణించుకోలేక ఏబీవీపీ గుండాలు మద్యం మత్తులో దాడులకు దిగబడ్డారని విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎండి లతీక్ అహ్మద్, యూనిట్ సెక్రటరీ కృప మరియా జార్జ్ తదితరులపై దాడి చేశారు. మహిళా సహచరులను ఏబీవీపీ గుండాలు దుర్భాషలాడారని మహిళలని చూడకుండా భౌతికంగా దాడులకు పాల్పడ్డారని కేవలం మూడు రోజుల ముందు వారు క్రియాశీల సభ్యుడు హర్షపై దాడి చేశారని ఇప్పుడు వారు ఈ క్రూరమైన హింసకు పాల్పడ్డారని. ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కమిటీ ఈ హింసను తీవ్రంగా ఖండిస్తున్నామని పోలీసులు సంబంధిత దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.



## పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలి

### కాంగ్రెస్ యువజన నాయకులు జర్పుల విజయ్

మరిపెడ,ఏప్రిల్ 18,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు జర్పుల విజయ్ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్క కుటుంబానికి అందే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.ఆరు గ్యారంటీలో పథకాలలో భాగంగా ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి దే అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపదలు వచ్చినా డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని,డోర్నకల్ నియోజకవర్గంలో ఉండబడిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు బుర్ర నవీన్, సోమా నాయక్, మహేష్ నాయక్, మంగీలాల్ నాయక్, నరేష్,నరసింహ,గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

## రామ్ కుమార్ గోపాల్

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 16 మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని అభ్యర్థుల, 109 ములుగు అసెంబ్లీ నియోజకవర్గం సెగ్మెంట్ ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ జిల్లాకు చేరుకున్నారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, తన చాంబర్ లో ఎస్పి శభరిష్, ఐటిడిఏ పిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ ను మర్యాదపూర్వకంగాకలసి మేడారం సమ్మక్క సారలమ్మ ప్రతిమ మెమోంటో, పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్, ఎస్పి ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లోఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన, కమిటీలు, బృందాలు ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలను ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాలతో వ్యయ పరిశీలకులు సమీక్షించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ డిప్యూటి డిఈఓ సిహెచ్ మహేందర్ జి , ఆర్డిఓ ఈఆర్ఓ సత్యాపాల్ రెడ్డి, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి సర్దార్ సింగ్, ఎక్సైజ్ అధికారులు లింగాచారి, సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# కడియం కావ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### కులాంతర వివాహితకు తండ్రి కులమే వర్తిస్తుంది

### భర్త కులము అసలు వర్తించదు

### ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పెసరు సారయ్య

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 18,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కడియం కావ్యపై ప్రతి పక్ష నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కులాంతర వివాహ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పెసరు సారయ్య హెచ్చరించారు.గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సారయ్య మాట్లాడారు.ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న వారిని అవమానించేలా కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న యువతులకు ఎవరికైనా తండ్రి కులమే వర్తిస్తుందని భర్త కులము వర్తించదని అన్నారు. ఈ విషయం తెలియని కొంత మంది మూర్ఖులు కడియం కావ్యను మమ్మద్ కావ్య నజీర్ అనడం సిగ్గు చేట న్నారు. రాజకీయ నాయకుల్లారా ఖబడ్దార్ ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వారిని అవమాన పరిచేలా కించపరిచేలా మాట్లాడితే ఉపేక్షించేది లేదన్నారు. కేవలం కడియం కావ్యను మాత్రమే కాదు యావత్ తెలంగాణలోని ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వారిని అవమాన పరు స్తూ కించపరుస్తూ మాట్లాడడం సరికాదన్నారు. మీ కొడుకులకు వివాహం చేయడానికి వరకట్నం పేరుతో కోట్ల రూపాయలలో కట్నం తీసుకొని ఆడపిల్లల తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.ఇంటర్ క్యాస్ట్ పెళ్లి చేసుకొని ఆదర్శంగా ఉంటున్న కడియం కావ్య తో పాటు ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న తాము ఆదర్శంగా ఉంటున్నామని పేర్కొన్నారు. పట్నం నుండి ప్రతి పల్లె వరకు ప్రతి గ్రామాల్లో కులాంతర వివాహం చేసుకున్న వాళ్లు ఎంతోమంది ఉన్నారని మేమంతా ఏకమైతే గ్రామాల్లో తిరగలేరని హెచ్చరించారు.కావ్యను గుంటూరు వాసి కాదని ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డపై పెరిగి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆమె తన పుట్టినరోజు వేడుకలను అనాధ ఆశ్రమాలలో మానసిక వికలాంగులతో నిరాడంబరంగా జరుపుకొని వారికి ఆర్థిక సహాయం చేస్తూ వారితో పాటు వారికి భోజన సదుపాయం కల్పిస్తూ వారితో పాటు సాధారణ భోజనం చేస్తూ తన కుటుంబంతో ఆరోజు నిస్వార్థంగా గడిపి ఆమె గొప్పతనాన్ని అభినందించాలని అన్నారు. ఎంతో మంది ప్రతిభ ఉండి కూడా చదువుకోలేని వారికి ఆర్థికంగా సహాయం చేస్తూ ఉన్నత విద్యను అందించేలా సహకరిస్తున్న ఆమె చాలా గొప్పతనాన్ని గ్రహించని దద్దమ్మలకు ఆమెను విర్శించే అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు సముద్రాల నాగరాజు, జనగామ జిల్లా నాయకులు చిలగాని రాకేష్, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ గన్ను నరసింహులు, నీలగట్టయ్య, గట్టు రమేష్, జీడి రమేష్, అంబటి కిషన్ రావు, స్వామి నాయక్, తాటికొండ యాదగిరి, గుర్రం పాతి కుమార్, ఎంపీటీసీ రాజు, గోనెల వెంకన్న, పున్నం నాగరాజు, చేరాలు, వెంకటస్వామి, యండీ కలీం తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ విజేత స్కిన్ అండ్ ఎస్తెటిక్స్ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ : హన్మకొండ బాలసముద్రంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ విజేత స్కిన్ అండ్ ఎస్తెటిక్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. స్కిన్ కేర్ కు సంబంధించిన ఉపకరణాలను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ విజేత మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరంలో మొట్టమొదటిసారిగా అధునాతన పరికరాలతో కాస్మటాలజీ, డెర్మటాలజీ, కాస్మెటిక్ సర్జన్, బొటాక్స్, ఇండక్టర్స్, హెయిర్ ట్రీట్మెంట్ లలో వైద్య సేవలు అందించేందుకు అన్ని సౌకర్యాలతో నిర్మించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభించిన జిల్లా ఎస్పీ శబరిష్



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్): వేసవి దృష్ట్యా ములుగు పట్టణంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ లో ములుగు ఎస్పి చొరవతో స్థానిక ఎస్త్సు చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని గురువారం నాడు జిల్లా ఎస్పి అంబరీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు స్థానిక సిఐ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని ప్రజలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృశ్య జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా పిల్లలు ముసలివారు అత్యవసరం అనుకుంటే తప్ప ఎండలో బయటికి రాకూడదని తప్పని పరిస్థితులలో గొడుగు, మంచి నీరు వెంట ఉంచుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ములుగు రవీందర్, సిఐ ములుగు రంజిత్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 9 వార్డు కౌన్సిలర్



మరిపెడ,ఏప్రిల్ 18,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి తో పాటు,సీనియర్ నాయకులు శ్రీపాల్ రెడ్డి, యువకులు,కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ సమక్షంలో శుక్రవారం చేరారు.వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి,మరిపెడపట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, అఫ్జల్,అజీజ్ పాషా, ఉప్పలయ్య ప్రజాపతి,అశోక్, ఉపేందర్,సోమయ్య, దుగుంట్ల వెంకన్న,వీరన్న, కృష్ణమూర్తి, లక్ష్మినారాయణ, యాకూబ్ పాషా, పాషా, షబ్బీర్,పులుసు ఉపేందర్, షేక్ మైనా,పాల్గొన్నారు

# ఫాసిస్టు బిజెపిని ఓడించండి



## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

కేసముద్రం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ఫాసిస్ట్ బిజెపి పార్టీని ఓడించాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో సిపిఎం పార్టీ నెల్లికుదు రు, కేసముద్రం మండలాల సర్వసభ్య సమావేశం కామ్రేడ్ మార్తి నేని పాపారావు అధ్యక్షతన జరిగింది.సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల ,శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మళ్ళీ పార్లమెంటు ఎన్నికల్లో అదే పాత నినాదాల కు కొత్త రంగులు ను అద్ది భూతద్దంలో పెట్టి హామీల వర్షం కురిపిస్తుందని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోడీ గత ఎన్నికల ముందు స్విస్ బ్యాంకులో దాచిన నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్క ఖాతాలో 15 లక్షలు పడలేదని ఆరోపించారు. రైతులకు వ్యతిరేకమైన రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చి సంవత్సరంన్నర కాలంలో ఢిల్లీలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తున్న కాలంలో 750 మంది రైతులను చంపిన ఘనత మోడీ ప్రభుత్వానిదే అని ఆరోపిస్తూ ఆయనకు రైతుల ఉసురు తాకుతుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుంటే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ,లక్షల కుటుంబా లను రోడ్డుపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు.మతాల పేరుతో మణిపూర్ లో మైనార్టీ , క్రైస్తవులపై దాడులు చేసి మహిళలను వివస్త్రలుగా చేసి మారణ హోమం సృష్టిస్తుంటే మోడీ ఎందుకు మాట్లాడరని, ఆ రాష్ట్రానికి ప్రధానమంత్రి కాదా అని ఆయన ప్రశ్నించారు.మహబూబా బాద్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని మేము రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పిగతంలో హామీ ఇచ్చి ఇప్పటివరకు ఉక్కు ఫ్యాక్టరీ ఊసే ఎత్తని బిజెపికి ఓట్లు అడిగే నైతికహక్కు లేదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల చేతిలో బిజెపికి గుణపాఠం తప్పదని సాదుల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి రాజన్న, కేసముద్రం,నెల్లికుదురు మండలాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శులు మోడెం వెంకటేశ్వర్లు, పేరుమాండ్ల తిలక్ బాబు, వివిధ మండలాల ,మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి ,చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్ర, కావటి నరసయ్య, గొడిశాల వెంకన్న,ఇసం పెళ్లి సైదులు,పేరుమండ్ల బాబు గౌడు, నరసయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు, కదిరి రాజు, ముద్ర కోల శ్రీను, లక్ష్మి ,నరసమ్మ, రాజు ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, గురువుల మాటలు విని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### శారదా పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్

### శారదా విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### చిన్నారులకు మెడల్స్, గ్రాడ్యుయేషన్ సర్టిఫి కెట్స్ అందచేసిన ప్రిన్సిపాల్ సత్యనారాయణ గౌడ్




పరకాల, ఏప్రిల్ 18, సూర్య న్యూస్ : గురువులు, తల్లిదండ్రుల మాటలు విని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని శారదా విద్యాలయ పాఠ శాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యాలయమైన శారదా విద్యాలయ హై స్కూల్లో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు,చిన్నారులు రంగు రంగు దుస్తువులతో




అందంగా ఆలరించి డ్యాన్స్‌లు, పాటలు, ఆటలు, విధ సంస్కృతిక కార్య క్రమాలతో అందరిని అలరించిమై మరిపించారు. కార్య క్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా తయారవుతారని తెలి పారు. తల్లిదండ్రుల, గురువుల మాటలు విని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. గ్రాడ్యుయేషన డే సందర్భంగా పిల్లలకు మెడల్స్ , గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్స్ అందించి చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు సుజిని, నిరోష, భార్గవి, మంజుల, స్వప్న, వనిత, హైమ , రజిత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని పాతాళానికి తొక్కాలి

**భూ బకాసురుడు ఆరూరి రమేష్**

**రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన విషయం మర్చిపోతారా**

**వర్ధన్నపేట ప్రజలు ఛీ కొడితే బీజేపీ మళ్లీ మనకే రుద్దుతుంది**

**బిజెపి గత పది సంవత్సరాలలో వరంగల్ కు ఏం చేసిందో చెప్పాలి**

**వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య**



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ : బీజేపీ పార్టీని, అరూరి రమేష్ ను పార్లమెంట్ ఎన్నికలలో పాతాళంలోకి తొక్కాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.హన్మకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొని మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రజలు కొట్టిన దెబ్బ సరిపోలేదు మళ్ళీ ఇప్పుడు కొట్టె దెబ్బతో మళ్ళీ రావాలంటే భయపడాలి అన్నారు.న సొంత ఊరుకి సొంత ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టం అన్నారు.తాను లోకలో నాన్ లోకలో వర్ధన్నపేట ప్రజలకు తెలుసు అన్నారు. ఆరూరి రమేష్ ను పెద్దపులి అంటున్నారు కాని పెద్దపులి కాదు గుంటనక్క అన్నారు. వర్ధన్నపేటలోని భూములు గుట్టలు కబ్జా చేసి ఆరగించిన అది అడగకముందే పార్లమెంటు నియోజకవర్గం మీద పడ్డారని ఎద్దేవ చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తా అంటుంది అలాంటి పార్టీ మనకు అవసరమా అన్నారు. నిత్యం కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడిపే పార్టీలు దేశానికి ప్రమాదకరమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల ఆడబిడ్డగా అడుగుతున్న అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తను వర్ధన్నపేట వెంటనే కానీ ఎప్పుడు వర్ధన్నపేట నుండి పోటీ చేయలేదు వద్దన్నపేట అభివృద్ధిలో తన పాత్ర ఉంది అన్నారు. కొంతమంది వ్యక్తులు కడియం కావ్య లోకల్ కాదు అంటున్నారు ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే ఉద్యోగం చేసిన బిడ్డ ఎలా లోకల్ కాకుండా పోతుందని ప్రశ్నించారు. ఆరూరి రమేష్ కు చిన్న మెదడు చితికిపోయింది అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు రాజకీయానికి సేవ చేయడానికి రావాలి కానీ ఆరూరి రమేష్ వ్యాపారాలు విస్తరించుకోవడానికి వచ్చాడని అన్నారు.దేశంలో బిజిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల పై దాడులు జరుగుతున్నాయి.బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో లౌకిక వాదం లేకుండా చేస్తారు. ఇప్పటికే సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చేసుస్తున్నారు కానీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎలాంటి మచ్చ లేని కడియం కుటుంబంలోని కడియం కావ్యకు ఓటు వేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట రామ్ నర్సింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్, ఈసం సురేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రవళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆనంద్ కుమార్, బొడ్డు సునీత, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిర్మాని శేఖర్ రావు, కోఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సీఎం సభ విజయవంతం చేయాలి

**రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ**

**మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ధనసరి సూర్య**



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్): మహబూబాద్ నియోజకవర్గ కేంద్రంలో మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి విచ్చేస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాక సందర్భంగా ములుగు నియోజకవర్గ పరిధిలో నుంచి ముఖ్య కార్యకర్తలు, నాయకులు భారీగా కదిలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అదేశాలతో ములుగు ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ, మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇంచార్జి దనసరి సూర్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవి చందర్, పార్లమెంట్ ఇంచార్జి వంగ రవి యాదవ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, పట్టన అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ములుగు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.



# ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ ఎంపి అభ్యర్థిగా మేకల సుమన్



పరకాల, ఏప్రిల్ 18, సూర్య న్యూస్ : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మేకల సుమన్ ధర్మ సమాజ్ పార్టీ నుండి బరిలో నిలుస్తున్నారు. ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ ఎంపి అభ్యర్థిగా మేకల సుమన్ ను డాక్టర్ విశారదన్ మహారాజ్ పటించి అనంతరం ఆయనకు బీ ఫామ్ అందచేశారు. ఈ సందర్భంగా మేకల సుమన్ మాట్లాడారు. మేకల సుమన్ కు కోడెపాక ప్రతాప్ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



# జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన గ్రామస్థులు



వర్ధన్నపేట. ఏప్రిల్ 18(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో వరంగల్ ఖమ్మం జాతీయ ఎన్ హెచ్ 563 రహదారిపై గ్రామస్తులు ధర్నాకు దిగారు. గత కొద్ది రోజులుగా డస్ట్ లారీల రవాణతో ఇబ్బందులు పడుతున్నామని నిరసన వ్యక్తం చేశారు. దీంతో ప్రధాన రహదారిపై ఇరువైపులా ప్రయాణించే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్థులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు.

# బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి భారీగా చేరికలు



**వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ కు ప్రజాబలం లేదు**

**ప్రజలంతా బిజెపి వైపు మోడీ పాలన వైపు మొగ్గు చూపుతున్నారు**

**వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్**

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి లోకి వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి.గ్రేటర్ వరంగల్ పరిధిలో గల హసన్ పర్తి లోని కే.ఎల్.ఎన్ కన్వెన్షన్ హాల్ లో బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి , ఎర్రగట్టు గుట్ట మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని విడి బిజెపి లోకి హసన్ పర్తి మండలంలోని పలు గ్రామాల ప్రజలు సుమారు 200 మందికి పైగా చేరారు.

వీరికి అరూరి రమేష్ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ గారు మాట్లాడుతూబీజేపీలో చేరేవారు త్యాగం చేస్తున్నట్టు లెక్క త్యాగధనులకు స్వార్థ పరులకు మధ్య పోటీ ఇది. కాంగ్రెస్ కి ఓటు వేస్తే దాని విలవ జీరో పేదవాళ్ల బ్రతుకులు మరింత బాగుపడాలంటే సుస్థిర పాలన కొనసాగాలంటే అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నిండు మనసుతో తనను మోదీ ని ఆశీర్వదించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో 66 వ డివిజన్ నాయకులు శిలం రాజేందర్, పిట్టల ముక్తీశ్వర్, గోనెల కుమారస్వామి, పెద్దమ్మ కోంరేల్లి, రమేష్ ముని పల్లి గ్రామం నుంచి అలుగు శ్రీధర్, ఉచిత రాజయ్య, ఉచిత రవి, బిక్షపతి, నాగారం గ్రామం నుంచి దేవునూరి హరీష్, వల్లాల వినయ్, కోలిపాక రేవంత్, వంశీ, వంగ పహాడ్ నుంచి గోనెల శ్రీకాంత్, శ్రీనివాస్, రవి, సుమన్ ముచ్చర్ల నుండి శివ కుమార్, ప్రసాద్ సుదాన్ పల్లి నుండి ఆళ్ల రవీందర్, శంకర్, హసన్ పర్తి నుండి శివ కుమార్, రాజ్ కుమార్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, పార్లమెంటరీ ప్రబారి మురళీధర్, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, గురుమూర్తి, నాయకులు కుమారస్వామి, కేశవరేడ్డి, జడ్పిటిసి సునీత, పిఎసిఎస్ చైర్మన్ రమేష్ గౌడ్, తిరుపతి, రాజేశ్వర్ రావు, రాంచంద్ర రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్, టౌన్,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఎన్టీఆర్ స్టేడియం సభా స్థలి మరియు హెలిపాడ్ మరియు పోలీస్ బందోబస్తే సంబంధించిన ఏర్పాట్లను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



## భూమి రక్షణకు,అధిక దిగుబడుల కొరకై

# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి : ఏఈఓ రామకృష్ణ

నర్సింహుల పేట ఏప్రిల్ 18 సూర్యా మేజర్ న్యూస్: భూమి రక్షణకు, అధిక దిగుబడుల కొరకై ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి ఏ ఈ ఓ రామకృష్ణ. మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో భూసార పరీక్ష మరియు మట్టి నమూనా తీయడం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఎఈఓ మాట్లాడుతూ భూమి యొక్క సారాన్ని పరీక్షించి తెలుసుకొనే పద్ధతిని భూసార పరీక్ష అంటారు.భూమి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందిస్తూ మొక్క పెరుగుదలకు, దిగుబడిని అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తుందిఅని అన్నారు.రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే ఏపూగ పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు.వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చునని దీని ద్వారా పంటపై పెట్టే పెట్టుబడి తగటమే కాక మంచి దిగుబడుల వలన మంచి ఆదాయం పొందవచ్చునని ఆయన అన్నారు.పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందించటం వలన నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను



అరికట్టడమేకాక భవిష్యత్ తరాలకు పంట పండించడానికి అనుకూలమైన మంచి నేలను అందించగలుగుతామని నేలలోని కొంత మట్టిని సేకరించి రసాయన పద్ధతుల ద్వారా లేదా ఇతర విశ్లేషణ పద్ధతుల ద్వారా పరీక్షించటం వలన నేలలో మొక్కకు కావాలసిన పోషక పదార్థాలు ఏయే పాళ్ళలో ఉన్నాయో తెలుసుకోవచ్చు. నేలలో ఉన్న నత్రజని, భాస్వరం, పొటాషియం మొదలైన పోషక పదార్థాలను మొక్కలు సేకరించటం వలన భూసారం తగ్గుతూ ఉంటుంది, అందువలన పంటను వేసే ముందే మట్టి నమూనా పరీక్షించటం ద్వారా ఆ నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని పంట వేసినప్పుడు తగ్గిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందిస్తే సరిపోతుంది.పైరుకి కావలసిన అన్ని రకాల పోషకాలు కొంత పరిమాణములో నేలలో సహజంగానే ఉంటాయి ఇది తయారై పైర్లకులభ్యం కావడం అనేది నేల భౌతిక రసాయనిక లక్షణాలు సూక్ష్మజీవుల చర్య వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది వీటిలో ఎంతో తేడాలు ఉంటే అవకాశం ఉంది. ఇవి ఎంత వరకు లభ్యమౌతునయో వేయదలిచిన పైరుకు ఎంత తక్కువ పడుతుందో నిర్ధారించి ఎరువులు వాడాలి. పోషకాల సమతుల్యత పాటించడానికి రసాయనిక ఎరువులు సక్రమ వినియోగానికి భూసార పరీక్షల ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నెలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకోవచ్చు. వేసిన పంటకు నెలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనప్పుడు భూసార పరీక్షల ద్వారా తక్కువగా ఉన్న పోషకాలను మాత్రమే నెలకు అందించడం వలన మంచి దిగుబడులు సాధించ డమే కాక నేలకు అందించే పోషకాలు కూడా బాగాతగ్గుతాయని అన్నారు.భూసారపరీక్షల్లో వివిధ దశలుప్రామాణిక మట్టి నమూనా సేకరణ.పరీక్షలు ప్రయోగశాలలో పరీక్షలు.ఫలితాల ఆధారంగా ఎరువుల సిఫారసులు సమస్యాత్మక నేలలు తగు సూచనలు.ప్రామాణిక మట్టి నమూనా సేకరణమట్టి నమూనా భూమి విస్తీర్ణం బట్టి వాళ్ల ను బట్టి రంగును బట్టి సేకరించాల్సి ఉంటుంది ఒకటి నుండి ఐదు ఎకరాల భూమిని ప్రామాణికంగా తీసుకొని 10 నుండి 15 చోట్ల మట్టి నమూనాలు సేకరించాలి. పొలంలో త్రిభుజాకారంలో 15 నుండి 20 సెంటీమీటర్ల వరకు తీసి పై నుండి కింది వరకు ఒక ఒక ఒక పక్కగా సేకరించాలి. ఆ విధంగా 10 నుండి 15 చోట్ల నుండి సేకరించిన మట్టిని చతుర్ భాగా పద్ధతిలో ఒక కిలో వచ్చే వరకు చేయాలి.మట్టి నమూనాలను సేకరించడం లో మెళుకువలు.చెట్ల కింద, గట్ల పక్కన,కంచెలు దగ్గర, కాలిబాటల్లో నమూనాలు తియ్యకూడదు.



పశువులఎరువు,వర్మికంపోస్టులవయాఉన్న చోట నమూనాలు తియ్యకూడదు. చౌడు భూముల్లో నమూనాలు విడిగా తీయాలి.రసాయనిక ఎరువులు వేసిన 45 రోజుల లోపు నమూనాలు తియ్యకూడదు. నీరు నిల్వ ఉండే పల్లపు ప్రదేశం లో మట్టిని సేకరించరాదు.ఇప్పుడే పల్లపు స్థలంలో మట్టిని సేకరించి రాదు.పండ్ల తోటలు వేయవలసిన పొలంలో సుమారు 3 నుండి 5 అడుగుల లోతు వరకు ప్రత్యేకంగా ప్రతి అడుగు 1,2,3 అని గుర్తు పెట్టి పంపాలి. నమూనా తీసేటప్పుడు నేలపై ఉన్న ఆకులుఆలమలు, చెత్తాచెదారం ,తేసివేయాలి గాని పై మట్టిని తొలగించి రాదు.చౌడు భూముల్లో 0 నుండి 15 సెంటీమీటర్లు 15 నుంచి 30 సెంటీమీటర్ల లోతు లో 2 నమూనాలు తీయాలి.మెట్ట ఆరుతడి సేద్యంలో పైరు పెరుగుతున్న సమయంలో నమూనా తీయవలసిన అప్పుడు వరుసల మధ్య నుండి నమూనా సేకరించాలి.భూసార పరీక్షా కేంద్రం ద్వారా నేల రంగు స్వబావం వంటి భౌతిక లక్షణాలు కాక ఉదజని సూచిక,లవణ పరిమాణం, సేంద్రియ కర్బనం, లభ్యం నిర్ధారిస్తారు .సమస్యాత్మక భూముల్లో సున్నం,జిప్సం వేయాలి సమపరిమాణాన్ని నిర్ణయిస్తారు. అవసరానికి అనుగుణంగా కూడా తెలుపుతారు.ఆధునిక వ్యవ సాయంలో భూసార పరిరక్షణ దృశ్య తొలకరిలో వేసవి దుక్కులు, నేల స్వభా వం, లక్షణాలు కనుగొనేందుకు భూసార పరీక్షల ఆవశ్యకత ఎంతైనా ఉంది. తద్వారా సరైన ఎరువులు యాజమాన్యం పాటించి నాణ్యమైన అధిక దిగుబడిని సాధించేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో మైదం వీరన్న, జంపన్న,రవి తదితరులు రైతులు పాల్గొన్నారు.